జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 14-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 368 పేజీలు: 4 వెల : రూ.7


# స్కూల్‌కు.. రాం రాం!







* మద్యం షాపు తరలించే వరకూ విద్యార్థులు స్కూల్‌కు బాయ్ కట్
* బడికి పంపేది లేదంటున్న తల్లిదండ్రులు మా పిల్లల భవిష్యత్ కంటే మీకు మద్యం షాపే ఎక్కువైందా అని ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు
* మా పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యతంటూ నిలదీస్తున్న తల్లిదండ్రులు
* భయం భయంతో పిల్లలకు పాఠశాలకు పంపించలేం
* ధర్నాలు, నిరసనలు తెలిపినా పట్టించుకోరేం అంటూ ఆగ్రహం
* అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఈదుపురం పాఠశాల ఉపాధ్యాయులు

**ఇచ్ఛాపురం, జూన్ 13 (వార్త):** ఈదుపురం, కేసుపురం గ్రామాల మధ్యలో ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన కంటైనర్ మద్యం షాపు చిచ్చు రేపుతోంది. ఈ మద్యం షాపును తరలించాలని గ్రామస్థులు గత కొన్ని రోజులుగా కోరుతున్నారు. అయినప్పటికీ నిర్వాహకుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతో గురువారం పాఠశాల విద్యార్థుల తల్లులు కంటైనర్ మద్యం షాపు వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. మద్యం షాపు తరలించాలని నినాదాలు చేశారు. నిర్వాహకులతో పాటు ఎక్సైజ్, పోలీసు అధికారులు స్పందించలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం తమ పిల్లలను పాఠశాలకు పంపించలేదు. 240 మంది విద్యార్థులకు గాను ఒక్కరు కూడా తరగతులకు హాజరుకాలేదు. మద్యం షాపు తరలించే వరకూ పిల్లలను బడికి పంపేది లేదంటూ తల్లిదండ్రులు ఒకే మాట మీద నిలబడ్డారు. దీంతో పాఠశాల బోసిపోయింది. హెచ్‌ఎం తవిటయ్య ఈ విషయాన్ని అధికారులకు సమాచారం అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇప్పటికే ఈ దుపురంలో రెండు మద్యం షాప్‌లు ఉండగా, మూడో షాప్‌ను పాఠశాల సమీపంలో ఏర్పాటు చేశారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిగమనంద గీత ఆశ్రమం, రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మూడు ప్రైవేటు కాన్వెంట్‌లు ఉన్న ప్రాంతంలో మద్యం షాపు ఏంటని ప్రశ్నించారు. తక్షణం వేరే చోటుకి తరలించాలన్నారు. కంటైనర్ మద్యం షాపును తరలించే వరకూ తమ పిల్లలకు స్కూల్‌కు పంపించమని స్పష్టం చేశారు. మా పిల్లల భవిష్యత్ కంటే.. అధికారులకు మద్యం షాపే ముఖ్యమా అని నిలదీశారు. అధికారులు ఏం చేస్తారో ఏంటో చూడాల్సివుంది.



# బెల్టు బాబులకు.. వారే అండదండ!





* మద్యం షాపుల వారే బెల్ట్ షాపులకు సప్లై
* కొందరు పోలీసు, ఎక్సైజ్ కనుసన్నల్లోనే గ్రామాల్లో మద్యం వేలం పాటలు
* పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు
* ఏరులై పారుతున్న మద్యం
* బెల్టుషాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు
* పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ అధికారులు

**సంతబొమ్మాళి, జూన్ 13(వార్త):** రాష్ట్రంలో బెల్ట్ షాపులు నిషేధంలో భాగంగా ఎక్కడ బెల్టు షాపు ఉండకూడదని తక్షణమే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినప్పటికీ సంతబొమ్మాళి మండలంలో ఉన్న ఐదు లైసెన్స్ వైన్ షాపుల యజమానులు, అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. గ్రామాల్లో మంచినీటి కష్టాలు ఉంటాయి కానీ బెల్ట్ షాపుల్లో మద్యానికి మాత్రం ఎలాంటి కొదవ లేదు. లైసెన్స్ వైన్ షాపుల వారు బెల్ట్ షాపులకు ఎంఆర్‌పీ ధరకే మద్యం సరఫరా చేస్తున్నారు. ఈ బెల్టు షాపుల నిర్వాహకులు అధిక ధరకు గ్రామాల్లో మద్యం విక్రయాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో వేలంపాట వేసి ఊరికి కొంత సొమ్ము కట్టి, మందుబాబులకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గంజాయి మత్తు పదార్థాలు దొంగతనాలపై అధిక దృష్టి సారించిన జిల్లా పోలీసు అధికారులు బెల్ట్ షాపులపై మౌనం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్, పోలీస్ అధికారులు మామూళ్ల మత్తులో తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. రాత్రి 8 గంటల తర్వాత లైసెన్స్ షాపుల నుండి బెల్టు షాపులకు కొందరు పోలీసుల కనుసన్నలలోనే సరుకు సరఫరా అవుతోందని పలువురు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్ ఉన్న కేంద్రాలలోనే అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. భావనపాడు, మర్రిపాడు, సీతానగరం, నౌపడ, వడ్డితాండ్ర, సంతబొమ్మాళి, లక్కివలస బోరుభద్ర, మేఘవరం, తదితర గ్రామాలు, తీరం ప్రాంతాలలో బెల్టు షాపులు ఎక్కడికక్కడ వెలిశాయి. ప్రభుత్వానికి ముఖ్య ఆదాయ వనరు మద్యం అయితే, ఎక్సైజ్ వారికి మాత్రం అంతకంటే ఎక్కువ ఆదాయంగా మారిందని గుసగుసలు ఉన్నాయి. ప్రతి బెల్ట్ షాపు నిర్వాహకుడు లైసెన్సు మద్యం దుకాణం ద్వారా పోలీసులకు ఎక్సైజ్ వారికి నెలసరి ముడుపులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా సమాచారం ఇస్తే వారు బెల్ట్ షాపు దుకాణాల్లో హడావిడి చేసి మామూలు తంతు నడిపిస్తున్నారని విమర్శలు ఉండనే ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బార్లు, వైన్ షాపులలో మాత్రమే మద్యం విక్రయాలు జరపాలి. కాని సంతబొమ్మాళి మండలంలో ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు చొరవ తీసుకొని గల్లి గల్లి లో ఉన్న బెల్టు షాపులను అదుపు చేయాలని, బెల్టు షాపులకు సహకరించిన వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయించాలని మండలవాసులు కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసిన కూన

**సరుబుజ్జిలి, జూన్ 13(వార్త):** రొట్టవలస గ్రామపంచాయతీలో రైతులకు శుక్రవారం ఎమ్మెల్యే కూన రవికుమార్ విత్తనాలు. ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ నూతన చైర్మన్ శివ్వాల సూర్యనారాయణకు మాజీ ఎంపిటిసి తాడేల వెంకటరమణమూర్తి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తాడేల రాజారావు పూలదండ, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు అందించిన ఎన్ఈఆర్

**రణస్థలం, జూన్ 13 :** కొత్త విద్యా సంవత్సరాన్ని విద్యార్థులు ఉత్సాహంగా ప్రారంభించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యా మిత్ర కిట్ల పంపిణీ చేపట్టిందని ఎచ్చెర్ల శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం రణస్థలం హైస్కూల్ లో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పుస్తకాలు, ఏకరూప దుస్తులు తదితర అవసరమైన వస్తువులు సమయానికి విద్యార్థులకు అందడంతో, వారు నూతన విద్యా సంవత్సరాన్ని సానుకూల దృక్కోణంతో ప్రారంభించగలుగుతున్నారు. ఇది కేవలం పంపిణీ కార్యక్రమం మాత్రమే కాదు... రాష్ట్ర ప్రభుత్వం విద్యను ఎంతగా ప్రాధాన్యతగా భావిస్తోందో తెలిపే ప్రత్యక్ష ఉదాహరణ" అని పేర్కొన్నారు. అంతేగాక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం తరపున సన్న బియ్యంను హైస్కూల్‌కు అందజేసిన ఎమ్మెల్యే... "విద్యార్థుల



ఆరోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం. మంచి పోషకాహారం, ఉత్తమ విద్య కలిసివచ్చినప్పుడు పిల్లల భవిష్యత్తు చక్కబడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, స్థానిక అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ



**కొత్తూరు, జూన్ 13 (వార్త):** కర్లెమ్మ గ్రామ పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో ఆ గ్రామ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ నాయుడు చేతుల మీదగా శుక్రవారం రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భగవాన్ నాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చేందుకు సకాలంలో నాణ్యమైన వరి విత్తనాలు అందజేయడమే లక్ష్యంగా అన్నిరకాల విత్తనాలును ప్రభుత్వ రాయితీతో సకాలం లో రైతుసేవా కేంద్రానికి పంపిణీ చేస్తుందని కావున ప్రతి రైతు ప్రభుత్వం అందజేసిన అన్ని రకాల విత్తనాలను తీసుకొని వాటిని సద్వినియోగపరచుకోవా లని సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ నాయుడు రైతులకు సూచించారు. కార్యక్రమంలో కర్లెమ్మ మాజీ సర్పంచ్, నీటి సంఘం ఉపాధ్యక్షులు పడాల వెంకటకృష్ణ, ఎద్దు శ్రీను, బోర లక్ష్మణరావు, కాదూరి వాసు, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీ కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ మృతులకు వైసీపీ నివాళులు

**నరసన్నపేట, జూన్ 13(వార్త):** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపంగా నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మౌన ప్రార్ధన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్ ,జడ్పిటిసి చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల కార్పొరేషన్ విభాగ అధ్యక్షులు రాజపు అప్పన్న , జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు %ఖ జన% గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణమూర్తి , జిల్లా కార్యదర్శి రావాడ రామారావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు




ధర్మాన జగన్ , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు సురంగి నర్సింగరావు, తంగుడు జోగారావు , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ సర్పంచ్ బురల్లి శంకర్, మాజీ డైరెక్టర్ బబ్బోది ఈశ్వరరావు,సతివాడ రామినాయుడు , చింతు భీమారావు, సంతోష్ , గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**పలాస, జూన్ 13(వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ను శుక్రవారం పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మధ్యాహ్నం భోజన సమయంలో అకస్మాత్తుగా సందర్శించి, క్యాంటీన్ నిర్వహణ, పారిశుధ్యం, ఆహార నాణ్యతలను నిశితంగా పరిశీలించారు. లబ్ధిదారులతో క్యాంటీన్లో ఆహార నాణ్యత, రుచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ కు ఆహారం కొరకు విచ్చేసిన పేద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన ఆహారాన్ని, సేవా భావంతో అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సిబ్బందిని ఆదేశించారు.

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడ అన్న క్యాంటీన్లో అందిస్తున్న ఆహార నాణ్యతను, లభ్యతను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని, అదే రకంగా లబ్ధిదారుల ఫోన్ నెంబర్లను, ఆహార టోకెన్లను కూడా ఆన్లైన్ చేస్తున్నామని తద్వారా ప్రభుత్వం కూడా క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి, లబ్ధిదారుల ఫీడ్బ్యాక్‌ను తీసుకుంటుందని వెల్లడించారు.



## రైతుల పక్షపాతి చంద్రబాబు

**పలాస, జూన్ 13(వార్త):** రైతుల పక్షపాతి చంద్రబాబునాయుడిని పలాస ఉద్యానవన శాఖ అధికారి పావని అన్నారు.శుక్రవారం బొడ్డపాడు గ్రామ పంచాయతీలో రైతు సేవ కేంద్రం వద్ద రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్,గ్రామ పెద్దలు, ఎన్ డి ఏ కూటమి పెద్దలు, అండమాన్ వాస్తవ్యులు,సచివాలయం, రైతులు పాల్గొన్నారు.

## పలాసలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మించండి



**పలాస, జూన్ 13(వార్త):** అమరావతిలో శుక్రవారం రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని పలాస జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ వేగులాడ దుర్గారావు కలిసి పలాసలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మించాలని శుక్రవారం వినతిపత్రం అందించారు. పలాస లో ప్రైవేటు ఫంక్షన్ హాల్ సామాన్యులు వివాహాలు, ఇతర వేడుకలు చేసుకోవాలంటే రూ. 60వేల నుంచి లక్ష దాటుతుందని ఖర్చు తడిసిమోపెడవుతుందని మంత్రికి తెలియజేసారు. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలిసిన మంత్రి సానుకూలంగా స్పందించి పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా పేద ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకునేందుకు వీలుగా పలాసలో టీటీడీ కళ్యాణ మండపం నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పల్లాను పరామర్శించిన సాలిన



**ఇచ్ఛాపురం, జూన్ 13(వార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తండ్రి సింహాచలం ఇటీవలి మృతి చెందారు. శుక్రవారం ఆ కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ యాదవ్, ఎస్ ప్రదీప్, మోహన్ తదితరులు పరామర్శించారు.


## కస్తూర్బా స్కూల్ విద్యార్థినికి ప్రోత్సాహం



**ఇచ్ఛాపురం, జూన్ 13(వార్త):** స్థానిక కస్తూర్బా స్కూల్ విద్యార్థిని లింగం జ్యోస్నా 10 వ తరగతి లో టాపర్‌గా నిలిచింది.అర్బన్ హెల్త్ సెంటర్ పర్మాసిస్ట్ రఘు బాబు రెండు వేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందించారు.స్పెషల్ ఆఫీసర్ శిరీష, మెడికల్ ఆఫీసర్ అఖిల్ మనోహర్, తల్లి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదరాలికి అండగా రెడ్‌క్రాస్ సొసైటీ

**కొత్తూరు, జూన్ 13 (వార్త):** కొత్తూరులోని కొత్తపేట కాలనీకి చెందిన కోగానా పద్మావతి ఇల్లు కొద్ది రోజుల క్రితం అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. శుక్రవారం రెడ్‌క్రాస్ వారు మానవతా దృక్పథంతో వారికీ అవసరమైన గృహ వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ పొగిరి రవి, గండివలస ఆనందరావు, పొగిరి వినోద్, పొగిరి మనోజ్, పెద్దకోట యతిరాజు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# చంద్రన్నా..నీ మేలు మరువలేమన్నా..!

**సరుబుజ్జిలి, జూన్ 13(వార్త):** ఈమె పేరు శారద, నా భర్త బలగ సింహాచలం వ్యవసాయ కూలీ. నాకు ఇద్దరు పిల్లలు. పిల్లలను చదివించాలంటే కష్టంగా ఉండేది. పుస్తకాలు, యూనిఫాం కొనాలంటే అప్పులు చేయాల్సి వచ్చేది. చంద్రబాబు సీఎం అయ్యాక మా ఇద్దరు బిడ్డలకు తల్లికి వందనం కింద డబ్బు వస్తున్నాయి. చంద్రన్న మేలు మరవలేము.

**-బలగ శారద, వీరభద్రపురం.**
**చిన్న కాకితాపల్లి పంచాయతీ**





## కె.శాసనంలో విద్యా కిట్లు పంపిణీ

**ఇచ్ఛాపురం, జూన్ 13(వార్త):** కె శాసనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు ప్రాథమిక పాఠశాల ల లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపిపి బోర పుష్ప,సర్పంచ్ కరింగి త్రినాథ్ రెడ్డి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పేదిని బాబ్జి, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పలాస, జూన్ 13(వార్త):** రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పలాస మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు అన్నారు. శుక్రవారం లక్ష్మీపురం క్లస్టర్ పరిధిలో యూనిట్ ఇంచార్జి బూర్ల కృష్ణం రాజు ఆధ్వర్యంలోవిత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతిని, అభివృద్ధి కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరని చెప్పారని అందుకు పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలోదువ్వాడ శ్రీహర్ష, నీటి సంఘం అధ్యక్షులు ఎస్ మురళీ, పంచాయతీ పార్టీ అధ్యక్షకార్యదర్శులు తులసి, కిరణ్ ,నిమ్మడ బాబురావు, యదల్ నాయక్రావు, కవిటి రవి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 19న జడ్పీ స్థాయి సంఘాల సమావేశాలు

**శ్రీకాకుళం, జూన్ 13(వార్త):** జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు ఈ నెల 19న జరగనున్నాయి. ఈ సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే, జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ జరగనుంది. సంబంధిత శాఖల అధికారులు, సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఈవో శ్రీధర్ రాజా స్పష్టం చేశారు.

## యోగాసనాలు జీవితంలో భాగం కావాలి

**-పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణశ్రీ**

**శ్రీకాకుళం, జూన్ 13(వార్త):** యోగాసనాలు జీవితంలో భాగం కావాలని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ వెల్లడించారు. శుక్రవారం 80 అడుగుల రహదారిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ రోజు ఇంటి వద్దే యోగాసనాలు చేసుకోవచ్చన్నారు. యోగాసనాలు వేయడం వలన ఆరోగ్యం మెరుగుపరచు కోవచ్చని చెప్పారు. యోగాసనాలతో వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు పాండ్రంకి మురళీకృష్ణ, ఆయుష్ శాఖ నుండి చంద్రశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఈ హరీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, నగర ప్రజలు పాల్గొన్నారు.



# అబద్ధపు ఫిర్యాదులపై చర్యలు చేపట్టండి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను**
**కోరిన ఎమ్మెల్యే శిరీష**

**పలాస, జూన్ 13(వార్త):** పలాస మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, ఆటంక పరచాలనే దురుద్దేశంతో, ఫేక్ విజిలెన్స్ కంప్లైంట్స్‌తో ఇటు అధికారులను, అటు మున్సిపాలిటీ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్న సదరు వ్యక్తి మీద సీఎంఓ కి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

చీఫ్ సెక్రటరీ విజయనంద్‌ల్ని కలిసి అబద్ధపు ఫిర్యాదులతో సీఎంఓ లకి లెటర్ రాస్తూన్న ఈ పెద్ద మనిషి చరిత్ర చెప్పడం జరిగింది. 2014 నుంచి19 మధ్య ఇలాంటి అబద్ధపు ఫేస్బుక్, వాట్సాప్ న్యూసులతో హల్చల్ చేసి 2019 -24 మధ్య అప్పలరాజు హయాంలో హైదరాబాద్ పారిపోయిన ఈ పెద్దమనిషి ఎన్నికల ముందు మళ్ళీ పలాస వచ్చి మళ్లీ పాత బ్లాక్మెయిల్ దందానే మొదలుపెట్టిన సంగతి



ఆయన, ఆయన కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ లని ఆర్టిఐ ద్వారా తెప్పించుకొని పూర్తి వివరాలని పెద్దల ముందు పెట్టి సదరు వ్యక్తి మీద విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, ఈ వ్యక్తిని బ్లాక్లిస్టులో పెట్టమని కోరడమైనది.

ముందే చెప్పాను పలాస అభివృద్ధిని అడ్డుకునే వారిని ఎవరినైనా క్షమించేది లేదు అని స్పష్టం చేశారు.

# మున్సిపల్ సమస్యలు పరిష్కరించండి



**ఇచ్ఛాపురం, జూన్ 13(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ లో సమస్యలు పరిష్కరించాలని జనసేన నాయకులు దాసరి రాజు కోరారు. మున్సిపాలిటీ లో ఉన్న 13 షాప్ లను వేలానికి పిలిచారని కానీ ప్రజలకు ఆ సమాచారం అందకపోవడం వలన మున్సిపాలిటీ ప్రజలు ఇందులో అవకతవకలు ఉన్నాయని జనసేన దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు. ప్రజలు అందరికీ తెలిసేవిధంగా మరోసారి అవకాశం ఇచ్చేటట్టు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. అవకతవకలు పై దర్యాప్తు జరిపించవలసినదిగా కోరారు. మున్సిపాలిటీ 22 వ వార్డుసత్యసాయి స్ట్రీట్ దగ్గరశాంతినికేతన్ స్కూల్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉన్నది. ఇక్కడ కుళాయి పైపులైన్ వేసి సుమారు 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆ పైపుల నుండి నీళ్లు రాకపోవడం తో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 20 వ వార్డుకు చెందిన కొండ పోలమ్మ కొలనీ నియమించి 25 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ప్రధాన రహదారులు,స్ట్రీట్ లైట్స్ లేక అక్కడున్న స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 10వ వార్డు మెయిన్ రోడ్డు కార్జివీధి నుండి స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వరకు రోడ్డు మరియు డ్రైనేజీ ఈ రెండు సరిలేవని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులో స్ట్రీట్ లైట్స్ సరిగా పనిచేయడం లేదని, కాలువాలలో వర్షాల కారణంగా మట్టికూరుకుపోయున్నదని. కావున ప్రతీ కాలువలను పరిశుభ్రం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి , రోకళ్ళ భాస్కర్, కల్యాగౌడో, ప్రేమ్ కుమార్ బిసాయి, రుక్మాందర రావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపై వివక్ష మానవ హక్కుల ఉల్లంఘనే

**శ్రీకాకుళం, జూన్ 13(వార్త):** వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమీపంలోని శాంతా అనురాగ కళ్యాణ నిలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా, సూచనల మేరకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. శ్రీధర్, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భవిష్యత్తుకు బాటలు వేసిన వృద్ధులను కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేస్తూ అనాథాశ్రమాలలో వదిలేస్తుండటం దురదృష్టకరం. ఇది మానవ హక్కుల ఉల్లంఘనే" అని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు చట్టాలు, పథకాల గురించి వివరించారు.

తమ జీవితాంతం వారు కుటుంబానికి చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వృద్ధులకు ఏదైనా వేధింపులు ఎదురైతే, సంబంధిత న్యాయ సేవాధికార సంస్థను వెంటనే సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, ఫలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి.శివప్రసాద్, పి.దామోదర్, జి.ఇందిరాప్రసాద్, ఆశ్రమ ఇంచార్జ్ పి.సాయి సుదర్శన్ పాల్గొన్నారు.



# తల్లికి వందనానికి ఎన్‌పీసీఐ ఖాతా లింకు తప్పనిసరి

**-జిల్లాలో 1360 మంది విద్యార్థులు**
**ఇప్పటికీ చేయలేదు**

**శ్రీకాకుళం, జూన్ 13(వార్త):** తల్లికి వందనం పథకం ప్రయోజనాలను విద్యార్థులు సకాలంలో పొందాలంటే తమ బ్యాంకు ఖాతాలను జాతీయ చెల్లింపుల సంస్థ(ఎన్ పి సి ఐ)తో అనుసంధానం చేయించుకోవడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. షెడ్యూల్డు కులాల 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు అందే నిధులను వారి తల్లుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నిధులు వారి వ్యక్తిగత ఖాతాల్లోకి జమ కానున్నాయి. ఈ నేపథ్యంలో తల్లులు, విద్యార్థులు తమ ఖాతాలను వెంటనే జాతీయ చెల్లింపుల సంస్థతో అనుసంధానం చేయించుకోవాలని ఆయన సూచించారు. ఇంకా ఖాతా లేకపోతే తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్యాలయ ఖాతా తెరచి, దానిని కూడా తగిన విధంగా అనుసంధానం చేయించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికీ 1360 మంది విద్యార్థులు ఖాతాలను అనుసంధానం చేయించుకోలేదని కలెక్టర్ తెలిపారు. పథకం ద్వారా లబ్ధి పొందాలంటే ఖాతా అనుసంధానం తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మంచి పనులు చిరస్మరణీయం

**సరుబుజ్జిలి, జూన్ 13(వార్త):** సరుబుజ్జిలి శ్మశానవాటికలో వేసవికాలంలో నీరు ఉండక చాలా ఇబ్బందికరంగా మారటంతో కొద్దిరోజుల క్రితం ఆ గ్రామంలోని పాతిన కృష్ణమూర్తి మృతిచెందగా, ఆయన కర్మకాండలకు చాలా ఇబ్బంది పడ్డారు,. దీంతో ఆయన భార్య రాజులమ్మ తన భర్త జ్ఞాపకార్ధం శుక్రవారం అక్కడ చేతిపంపు బోరు తవ్వించారు. కుమారుడు పాతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవతా సేవతో మనిషి జీవించాలని, మనిషి పుట్టి తదానంతరం చివరికి చేరేది అక్కడకేనని తెలియజేశారు.





# జీఎస్టీ కట్టకుండా..!

* పలాస కాశీబుగ్గల్లో అక్రమంగా స్క్రాప్ వ్యాపారం * నిబంధనలు పాటించని స్క్రాప్ వర్తకులు
* రోజూ లక్షల్లో అక్రమ సంపాదన *పలాస నుంచి వెళ్తున్న స్క్రాప్ లారీని అడ్డుకున్న అధికారులు
*జీఎస్టీ బిల్లులు లేకుండా రవాణా *కోట్లలో టర్నోవర్ * జీఎస్టీ ఎగవేత * పట్టించుకోని అధికారులు

**పలాస, జూన్ 13 (వార్త):**
ప్రముఖ వ్యాపార కేంద్రం పలాన డివిజన్‌లోని పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఎంతో గుట్టుగా స్క్రాప్ బిజినెస్ నడుపుతున్న వర్తకులు నిబంధనలు పాటించకుండా అక్రమాలను మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ పాటించాల్సిన సర్కార్ అనుమతులు అమలు చేయకుండా అక్రమంగా స్కాప్ బిజినెస్ జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. రోజూ లక్షల్లో వ్యాపారం సాగుతున్నా జీఎస్టీతో పాటు ఇతర ట్యాక్స్‌లు చెల్లించకుండా గుట్టుగా అక్రమ వ్యాపారము సాగిస్తున్నారు. ఇక్కడ అక్రమ స్క్రాప్ బిజినెస్ నడుపుతున్న వర్తకులు అధికారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. చిన్న వ్యాపారము చేస్తున్నామని బయటకు నమ్మ బలికి లోపల బడా అక్రమ స్క్రాప్ బిజినెస్ చేస్తూ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇక్కడ అధికారులను మోసగిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇటీవల పలాస నుంచి హైదరాబాద్ వెళుతున్న స్క్రాప్ లారీని భోగాపురము వద్ద పట్టుబడిందని తెలిసింది. పలాస నుంచి స్క్రాప్ తో వెళుతున్న వాహనాన్ని విజయనగరము భోగాపు రం వద్ద అధికారులు తనిఖీలు చేశారు. మే31న నిర్వహించిన వాహన తనిఖీలలో పలాస నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తూ పట్టుబడిన స్క్రాప్ లారీ లో వెళ్తున్న వాటికి బిల్లులు లేక పోవడంతో సుమారు రెండు లక్షలు వరకు అపరాధ రుసుమును పలాస స్క్రాప్ యజమాని వద్ద వసూలు చేసినట్టు సమాచారం. ఇప్పటికైనా పలాసలో జరుగుతున్న స్క్రాప్ బిజినెస్ వ్యాపారంపై అధికారుల చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

